### మందకృష్ణ మాదిగ వరంగల్ లో
# స్వాగతం పలుకుదాం
## వేలాదిమంది తరలిరండి
### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలి మహేష్



యాచారం సూర్య న్యూస్ (మే 29):. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ కు జాతి ఆత్మగౌరవ పథకాన్ని రాష్ట్రపతి భవన్ లో పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా.. ఈనెల 31న వరంగల్ కు రానున్నారని ఆయనకు స్వాగతం పలకడానికి యాచారం మండలం నుండి వేలాదిమంది మాదిగ జాతి బిడ్డలందరూ తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలి మహేష్ పిలుపునిచ్చారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన జాతి కోసం, రిజర్వేషన్ సాధించేవరకు పోరాటం ఆగలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయన ఉద్యమాలని, త్యాగం, పరిశీలించి పద్మశ్రీ అవార్డు ఎంపిక చేయడం రాష్ట్రపతికి, కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



యాచారం సూర్య న్యూస్( మే 29):. మండల పరిధిలో చౌదర్పల్లి గ్రామ 1996-97 ఏడవ తరగతి బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరిగింది. గురువారం అనంతరం.. పాఠశాల చదువు పూర్తి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఒకే చోటకి చేరి మళ్లీ కలుసుకోవడం, వారు తమ మధురమైన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు కలుసుకొని సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి



మంచి మార్గం, చిన్ననాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సంతోషానికి అవ్వదు లేని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సమ్మేళనానికి ఉపాధ్యాయులు హనుమంత్ రెడ్డి, ఈదుకుల యాదయ్య, టీచర్ కమలమ్మ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సిద్ధపురం శ్రీకాంత్, ఎండి షబ్బీర్ అలీ, ఎల్ ఆనంద్, కొమ్ము ప్రకాష్, అమృత, మక్కపల్లి స్వరూప, రాణి, నరసింహ, సికిందర్, సంధ్యారాణి, సుధారాణి, హైమావతి,స్వప్న, రమణమ్మ, సుజాత, బాలమని,నవజ్యోతి, మల్లేష్, శ్రీరాములు, శేఖర్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

### పట్నంలో టిజేఎఫ్ పోస్టర్ ను ఆవిష్కరించిన
# టీయూడబ్ల్యూజే( హెచ్- 143) కమిటీ



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 29: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం టీజేఎఫ్ పోస్టర్ ను గురువారం టియుడబ్ల్యు జే( హెచ్-143) కమిటీ ఆవిష్కరించడం జరిగింది. ఈనెల 31వ తేదీన హైదరాబాద్ జలవిహార్ లో 25 సంవత్సరాలు పూర్తిచేసు కుంటున్న నేపథ్యంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ద్వారా కార్యక్రమం నిర్వహించు కోవడం జరుగుతుందని, ఈకార్యక్రమానికి జర్నలిస్టులు అందరూ భారీఎత్తున హాజరుకావాలని, ఇబ్రహీంపట్నం జర్నలిస్ట్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు చెరుకూరి మహేందర్, చెరుకూరి రాజు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల క్రితం టీజేఎఫ్ (తెలంగాణ జర్నలిస్టు ఫోరం) గా ఏర్పడి, తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర తెలియజేస్తూ రెండు



దఫాలుగా గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమాలు చేసిన ఏకైక జర్నలిస్టు యూనియన్ టీజేఎఫ్, తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం టియు డబ్ల్యు జే( హెచ్-143) గా ఏర్పాటు అయిందన్నారు. తెలంగాణ రాష్ట్రంసాధించిన టీజేఎఫ్ , 25 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర, జిల్లా కార్యవర్గం ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆవరణలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈనెల 31వ తేదీన హైదరాబాదులో జరగనున్న తెలంగాణ జర్నలిస్టు ఫోరం సభను యూనియన్ జర్నలిస్టు సోదరులందరూ భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయగలరని కోరారు. తెలంగాణ ఉద్యమం కోసమే కాదు, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం, 25 సంవత్సరాల పాటు జర్నలిస్టుల హక్కులకోసం అనేక కార్యక్రమాలు చేపట్టిన తెలంగాణ జర్నలిస్టు ఫోరం కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జర్నలిస్ట్ నాయకులు పి వెంకటేష్, పి క్రాంతి, సురమోని బాబు, చీమలకృష్ణ యదవ్,ఆర్ సంతోష్, నరేందర్, మొలుగు శ్రీనివాస్, యాదగిరి, బసవపురం దశరథ, మహేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులను
# ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మే 29) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులను ఇండ్లు కట్టే సమయంలో మేస్త్రీలు కూలీలు ఇటుకలు ఇసుక తదితర వ్యాపారస్తులు ఇబ్బందులు పెడితే ఎక్కువ ధరలు డిమాండ్ చేస్తే చర్యలు తీసుకుంటామని కేశంపేట్ తహసిల్దార్ ఆజాంఅలీ, మండల అభివృద్ధి అధికారి శ్రీకిష్ణయ్య అన్నారు. గురువారం కేశంపేట మండల అభివృద్ధి కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ సమయంలో గ్రామపంచాయతీలో మేస్త్రీలు గాని కూలీలు గాని మార్కెట్ రేట్లు కాకుండా ఎక్కువ రేట్లు లబ్ధిదారుల నుండి ఆశించకూడదని అదేవిధంగా ఇటుకలు సిమెంటు స్టీలు మరియు కంకర అమ్మే వ్యాపారస్తులు కూడా ప్రభుత్వం ఇచ్చిన రేట్ల ప్రకారమే అమ్మే విధంగా చూడాలని ఆదేశించారు. అలాగే లబ్ధిదారులకు మార్కెట్ లో అందుబాటులో ఉండే రేట్ల ప్రకారము ఇంటి నిర్మాణ సామాగ్రి కొనుగోలు చేసే విధంగా చూడాలని పంచాయతీ కార్యదర్శులను మండల ధరల కంట్రోలింగ్ కమిటీ ద్వారా తెలియజేయడము జరిగింది అని తెలిపారు. ఇట్టి విషయంలో ఏదైనా పొరపాట్లు జరగకుండా చూడాలని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. సమావేశంలో శ్రీ కిష్టయ్య మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాసిల్దార్ అజం అలీ మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



### అమీర్పేట్ అటల్ జి వ్యవసాయ క్షేత్రంలో
# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 29: 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను రికార్డు స్థాయిలో పెంచిన నరేంద్ర మోడీ రైతుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి రూరల్ జిల్లా మహేశ్వరం మండలం అమీర్పేట్ అటల్ జీ వ్యవసాయ క్షేత్రంలో బిజెపి కిసాన్ మోర్చా నాయకులు రైతులతో కలసి 14 రకాల పంటలకు నిన్న క్యాబినెట్ సమావేశంలో కనీస మద్దతు ధరను గణనీయంగా పెంచినందుకు ప్రధానమంత్రి మోడీ కి అభినందనలు తెలియజేస్తూ నరేంద్ర మోడీ చిత్రపటానికి రైతులతో కలిసి వ్యవసాయ క్షేత్రంలో పాలాభిషేకం చేశారు. పత్రికా సమావేశంలో మాట్లాడుతూ 2014లో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుండి నేటి వరకు దఫాల వారీగా కనీస మద్దతు ధరను రికార్డ్ స్థాయిలో పెంచిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానిది అని ఆయన అన్నారు. భారతదేశ అభివృద్ధి వ్యవసాయ అభివృద్ధిపై ఆధారపడి ఉన్నదని నరేంద్ర మోడీ విశ్వసిస్తున్నారని రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని ఆలోచనతోనే రైతాంగానికి అన్ని రకాలుగా అండగా నిలుస్తున్న ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమని శ్రీధర్ రెడ్డి అన్నారు. రసాయన ఎరువుల ధరలు అంతర్జాతీయ మార్కెట్లో విపరీతంగా పెరిగినప్పటికీ పాత ధరలకే రసాయన ధరలను అందించడంతోపాటు వ్యవసాయ రంగంలో నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానము నూతన వంగడాల ఆవిష్కరణ దిశగా ప్రగతి పథంలో వ్యవసాయాన్ని తీసుకువెళ్లే ప్రయత్నం నరేంద్ర మోడీ చేస్తున్నారని శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు . ప్రధానంగా తెలంగాణలో వరి ప్రత్తి వంటి పంటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారని వారికి మద్దతు ధరల పెంపు తీపి వార్తగా శ్రీధర్ రెడ్డి అభివర్ణించారు . ప్రతి క్వింటాలకు 589 రూపాయలను వడ్లకు క్వింటాలకు 69 రూపాయలు జొన్నలకి క్వింటాలకు 328 రూపాయలు వేరుశనగ క్వింటాలుకు480 రూపాయలు మొక్కజొన్న క్వింటాలకు175 రూపాయలు ఇలా 14 రకాల పంటలకు గణనీయంగా పెంచుతూ నిర్ణయం తీసుకోవడం శుభదాయకమన్నారు . రాష్ట్ర ప్రభుత్వం కూడా శాసనసభ ఎన్నికల సమయంలో అన్ని రకాల పంటలకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించి మాట తప్పడం విచారకరమని రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు అండగా నిలబడాలని శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాండిచ్చేరి కిసాన్ మోర్చా ఇంచార్జ్ పాపన్న గౌడ్, మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహ్మరెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్, అటల్ బిహారీ వాజ్పేయి వ్యవసాయ క్షేత్ర నిర్వాహకులు, హరిబాబు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దే సుదర్శన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జక్కా రవీందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి నిరంజన్, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ యాదవ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాసాని వెంకటేష్ గౌడ్, గుంత లక్ష్మయ్య, బిజెపి మండల అధ్యక్షుడు యాదేశ్ పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీ వద్దు- పంటలు పండించుకునే భూములే ముద్దు



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 29: ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యాచారం మండలంలో ఫార్మసిటీ విషయంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర టిడిపి కార్యదర్శి జలమొని రవీందర్ మాట్లాడుతూ... మళ్లీ మొదటికి తీసుకురావడంలో రెండు పార్టీలు అప్పుడు బీఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేయడంలో ఎంత దిట్టలో రైతులకు తెలిసి వచ్చిందన్నారు. మేము కచ్చితంగా దీనిపై పోరాటం చేస్తాం ఫార్మాసిటీ వద్దు రైతులు పంటలు పండించుకునే భూములు భూములుగానే ఉండాలి ఇది తెలుగుదేశం పార్టీ తరఫున డిమాండ్. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలంలో మేజర్ గ్రామపంచాయతీల స్థలాలను ఫార్మాసిటీకింద తీసుకోవాలని గత ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ అప్పుడున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అదేవిధంగా కేటీఆర్, హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి కలిసి ఫార్మాసిటీని తీసుకొని వస్తే ఈ ఫార్మాసిటీ వల్ల గ్రామాలకు గ్రామాలు ఖాళీ చేయాల్సిన పరిస్థితి వస్తుందని ప్రజలకు ఆక్సిజన్ అనేది కరువైపోయి కార్బన్ డయాక్సైడ్ తో మందుల వాసనలతో వికాలాంగులుగా మరణాలతో చాలామంది అవస్థలు పడే పరిస్థితివస్తుంది కాబట్టి ఫార్మాసిటీని ఈగ్రామాలలో ,మండలాలలో, ఈ నియోజకవర్గాల్లో ఉంచవద్దని అప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్ రెడ్డి రంగారెడ్డి, జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులైన కోదండ రెడ్డి కాంగ్రెస్ పార్టీ క్యాడర్ మొత్తం ఉద్యమాలు చేసి గ్రామాలలో ఫార్మాసిటీకి సంబంధించిన అధికారులను రానివ్వకుండా ఆర్డీవో, కలెక్టర్ల పై దాడులుచేసి ఈ భూములు రైతులకే ఇవ్వాలి లేదంటే మీరు ఈగ్రామాలలోకిఎలా వస్తారోచూస్తాం మేము రైతుల పక్షాన్నేఉంటామని, మా ప్రాణాలను అడ్డుపెట్టైనా సరే ఫార్మను రానివ్వకుండా చేస్తామని గొప్పగొప్ప స్పీచ్ లు ఇచ్చి ర్యాలీలు తీసి సభలు పెట్టి పీసీసీ క్యాడర్ ను అంతా గ్రామాలలో తిప్పి ఇప్పుడున్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో కూడా ఫార్మసిటిని రానివ్వద్దని తన నోటితో కూడాచెప్పించి ఈరోజు చేతులెత్తేసి రైతులను ఏం చేద్దామని అనుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గర్జు తీరిందికదా గద్దకెక్కినంకదా మాపార్టీ అధికారంలోకి వచ్చిందికదా మాపార్టీ అధికారంలోకి రావడానికి ఈ ఉద్యమాలు ఇవన్నీకూడా చేసినం ఇదిప్రజలు ఎటుచెబితే అటు తిరుగుతారు అనుకుంటే కాంగ్రెస్ పార్టీకి రైతులందరూ సరైన గుణపాఠం చెప్తారని ఆయనఅన్నారు. ఇప్పటికైనా పోయిందేమీ లేదు గ్రామాలలో రైతులు కోరుకున్నట్టుగా ఫార్మసిటిని ఈ నియోజకవర్గాల నుంచి తొలగించి ప్రజలకు మీరు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో తిరగబడితే కాంగ్రెస్ నాయకులు ఊర్లు విడిచి పోవాల్సి వస్తుంది జాగ్రత్త అని జలమోని హెచ్చరించారు.

# సాయి పట్ల భక్తి విశ్వాసాలే భక్తుని సిరిసంపదలు

### రెండవ శిరిడిగా చింతపల్లి సాయి సన్నిధి ఆలయం.
### 3 రోజులుగా సాయి సన్నిధి 18వ (అష్టాదశమ) వార్షికోత్సవ వేడుకలు.

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 29: రెండవ శిరిడిగా పేరు పొందిన చింతపల్లి శ్రీ సాయినాధుని వార్షిక మహోత్సవాలలో భాగంగా చివరి రోజు శ్రీశ్రీశ్రీ శ్రీధర స్వామి, శ్రీ కొడకండ్ల శ్రీ రామచరణ్ శర్మ, శ్రీ శాసనగొండ శివ కిరణ్ శర్మ ఆధ్వర్యంలో చింతపల్లి సాయి సన్నిధి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిపించారు. గురువారం నిర్వహించిన కార్యక్రలు గవ్యాంత పూజలు, అష్టోత్తర శతకలశ ఆవాహన గురుదత్తహవన సహిత రుద్ర హవనము.ఉ? 9.00 గం॥లకు మహాపూర్ణాహుతి.ఉ? 10.00 గం?లకు గో వృషభ కళ్యాణం. ఉ?11.00 గం?లకు తెలంగాణ తిరుమల శ్రీ స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ





మహోత్సవం.

స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవము.

భూలోక వైకుంఠ క్షేత్రము (అయిన) పద్మావతి గోదా సమేతుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి యొక్క దేవస్థానము నుండి స్వామి వారి యొక్క ఉత్సవ మూర్తులను ఏర్పాటు చేసుకొని, శ్రీ వేంకటేశ్వర పద్మావతి ఆండాల్ అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని కడురమణీయంగా వైభవోపేతముగా ఆలయ స్థానాచార్యులు, ప్రధాన అర్చకులు అయినటువంటి దిట్టకవి శ్రవణ్ స్వామి వారి యొక్క ఆధ్వర్యంలో స్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభంగా నిర్వహించారు. మ॥1.00 గం॥ల నుండి సాయినాధుల వారికి అష్టోత్తర శతకలశాభిషేకం. అవబృదస్నానం నీరాజనం, మంత్ర పుష్పములు, తీర్థప్రసాద వితరణం, మహాదాశీర్వచనం, పండితసన్మానము అన్న ప్రసాద వితరణ. సాయంత్రం 6-00?లకు శ్రీసాయినాధుల వారి (పల్లకి సేవ) ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవో పేతంగా జరిగాయి. శ్రీ మొక్కపాటి బ్రహ్మం మాస్టారు నేతృత్వంలో సుశిక్షితులు అయిన వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన శిష్య బృందం కోలాటం



భజనలతో విద్యుత్ దీప కాంతులతో శకటంపై రాజాధిరాజా యోగిరాజ లోకపాలకుడైన తీమూర్త్యాత్మకుడైన సాయినాధుని శోభాయాత్ర అంగరంగ వైభవంగా కన్నుల పండుగ జరిగింది. వివిధ ప్రాంతాల నుండి గత మూడు రోజులుగా జరుగుతున్న శ్రీ సాయి సన్నిధి 18వ వార్షికోత్సవ వేడుకలకు పెద్ద ఎత్తున సాయి భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకొని సాయి కృపకు పాత్రులై తరించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ సకల సౌకర్యాలు కల్పించిన సాయి సన్నిధి ఆలయ కమిటీ సభ్యులు. వార్షికోత్సవాలు నిర్విఘ్నంగా కొనసాగేందుకు సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆలయ ట్రస్ట్ చైర్మన్ మంచి కంటి ధనుంజయ ధన్యవాదాలు తెలిపారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం,బలగం

### ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతీ కార్యకర్త ప్రజల్లోకి తీసుకువెళ్లాలి.
### స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే బాలునాయక్.



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 29: దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలం కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న దేవరకొండ అభివృద్ధి ప్రదాత శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. చింతపల్లి సాయి సుమంగళి గార్డెన్స్ లో ఒకే కార్యకర్తలతో సమావేశమై మండల అభివృద్ధి, గ్రామ పంచాయతీల అభివృద్ధి కార్యక్రమాలు, జరగబోయే స్థానిక సంస్థల గురించి చర్చించారు. ఇప్పటికే మీకు హామీ ఇచ్చిన కార్యక్రమాలు దాదాపుగా పూర్తి చేయడం జరిగిందని,ఇంకా మిగిలి ఉన్న మీమీ గ్రామాభివృద్ధి కార్యక్రమాలు



నాదృష్టికి తీసుకురావాలని, ఆపనులను కూడా త్వరగా పూర్తి చేస్తామని హామీఇచ్చారు. గత ప్రభుత్వంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఎన్నోకేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసినా మొక్కవోని ధైర్యం, ఆత్మవిశ్వాసంతో కాంగ్రెస్ పార్టీని మంచి మెజారిటీతో గెలిపించారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఆపదలో ఉంటే ఎప్పుడైనా తాను అండగా ఉంటానని, రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమంకోసం భారీగా నిధులు ఖర్చు చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న నిర్ణయాలు, పథకాలు సోషల్ మీడియా ద్వారా ప్రజలలోకి తీసుకెళ్లే బాధ్యత మీది - అర్హులైన కార్యకర్తలని ప్రజా ప్రతినిధులుగా తీర్చిదిద్దే బాధ్యత నాదని ఎమ్మెల్యే అన్నారు. అదేవిధంగా దేవరకొండ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా, పార్టీలకు అతీతంగా పనిచేసి మీనమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ప్రతి కార్యకర్తకు, ప్రజలందరికీ అందుబాటులో ఉండి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తానని ఎమ్మెల్యే బాలు నాయక్ కార్యకర్తలందరికీ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, తాజా, మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

